క్లుప్తంగా

కృష్ణుడికి వెండి కిరీటం

మదనపల్లె సిటీ: మదనపల్లె పట్టణం గోవర్ధన గిరి వెలసిన శ్రీకృష్ణ ఆలయంలో స్వామికి ఫిజియోథెరపిస్టు డాక్టర్ మురళి వెండి కిరీటం అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ను సన్మానించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

ఘనంగా జమాలమ్మ గంధోత్సవం

బి.కొత్తకోట: మండలంలోని గట్టు పంచాయతీ కొండకిందపల్లె గ్రామ సమీపంలో ఉన్న జమాలమ్మ అమ్మవారి గంధోత్సవం కందుకూరు లియాఖత్, రసూల్ సాబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దర్గా వద్ద పకీర్లు ప్రత్యేక గీతాలాపన చేశారు. అనంతరం మత గురువు రసూల్ సాబ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి గంధ మహోత్సవాన్ని నిర్వహించారు. సందర్శకులకు అన్నదానం చేశారు.

వినాయక ఉత్సవాలకు అనుమతి అవసరం

కురబలకోట: వినాయక చవితి ఉత్సవాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ముదివేడు ఎస్‌ఐ ముబీన్ తాజ్ అన్నారు. బుధవారం ఉత్సవ నిర్వాహకులు, నాయకులతో ఆమె సమావేశం నిర్వహించారు. వినాయక విగ్రహాల వద్ద డీజె సౌండ్ పరిమితంగా ఉండాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గించరాదన్నారు. నిబంధన లు అతిక్రమిస్తే తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆదాయ మార్గాలతోనే ఆర్థిక అభివృద్ధి

తంబళ్లపల్లె: మహిళా సంఘం సభ్యులు ఆదాయ మార్గాలను ఎంచుకుని వినియోగించునప్పుడే ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఏపీఎం గంగాధర్ తెలిపారు. ఎంయస్ అధ్యక్షురాలు కుమారమ్మమ అధ్యక్షతన జీవనోపాధి, ఆదాయ వనరులు, అభివృద్ధి అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సంఘ సభ్యులు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాల లబ్ధి, ఆర్థిక సాయాలతో స్థానిక ఆదాయ వనరులను వినియోగించుకుని ఆదాయం పొందాలన్నారు.దీంతో జీవన ప్రమాణాలు మెరుగుపడుతాయన్నారు.

అవగాహనతోనే హక్కుల సాధన



హక్కులపై వివరిస్తున్న జడ్జి ఉమర్ ఫరూఖ్

తంబళ్లపల్లె: ప్రతి ఒక్కరిరూ రాజ్యాంలోని హక్కులపై అవగాహన కలిగి ఉన్నప్పుడే హక్కులు సాధించుకునే అవకాశం ఉందని మండల న్యాయసేవా సంఘం అధ్యక్షులు, స్థానిక న్యాయమూర్తి ఉమర్‌ఫరూఖ్ అన్నారు. బుధవారం తంబళ్లపల్లెలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. హక్కులపై న్యాయమూర్తి అవగాహన కల్పించారు. అనంతరం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణకు సహకరించాలన్నారు. అనంతరం కోర్టు ఆవరణంలో మొక్కలు నాటారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగమల్‌రెడ్డి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

15న వ్యాపారవేత్తలకు అవగాహన సదస్సు

మదనపల్లె సిటీ: మదనపల్లె ఆర్టీసీ డిపో పరిధిలోని ములకలచెరువు బస్టాండు వద్దనున్న ఖాళీ స్థలం దీర్ఘకాలిక వ్యాపారం కోసం స్థలం లీజు విషయంపై ఔత్సాహిక వ్యాపారవేత్తలకు 15న అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు వన్‌డీఎం మూరే వెంకటరమణారెడ్డి తెలిపారు. స్థానిక బస్టాండువద్దనున్న ట్రైనింగ్ హాలులో సాయంత్రం 3 గంటలకు సమావేశం జరుగుతుందన్నారు.

పల్లెల ప్రగతే ప్రభుత్వ లక్ష్యం

తంబళ్లపల్లె: పల్లెల ప్రగతే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్ తెలిపారు. సర్పంచ్ నీలూఫర్, వైస్ ఎంపీపీ కరీమ్ ఆధ్వర్యంలో పల్లెబాట నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలకరించి సమస్యలను తెలుసుకున్ని కొన్ని వాటిని అక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా కొత్తగా మంజూరైన పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ భార్గవరెడ్డి, ఎంపీడీఓ సురేంద్రనాథ్, ఏపీఓం గంగాధర్, నాయకులు మైనుద్దిన్, రామూర్తి, కోటిరెడ్డి, రమణమ్మ, ఏఈలు హరి, సుజాత, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను విజయవంతం చేయాలి

తంబళ్లపల్లె: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష ఆరోగ్య కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా స్పెషల్ ఆఫీసర్ స్కందప్ప కోరారు. ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం పంచాయితీ కార్యదర్శులు, వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆశా, ఏఎన్ఎంలు గ్రామ వలంటీర్ల సహకారంతో ఇంటింటా సర్వే నిర్వహించి పిల్లలు, వృద్దుల ఆరోగ్య సమస్యలను గుర్తించాలన్నారు. వారి ఆరోగ్యం వివరాలను నివేదికలలో పొందుపరచాలన్నారు. ఎంపీడీఓ సురేంద్రనాథ్, పీహెచ్‌సీ డాక్టర్ మునికుమార్‌లు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- నాలుగున్నరేళ్ల పాలనను బేరీజు వేసుకోండి
- మంచి చేసిన ప్రభుత్వానికి మద్దతు తెలపండి
- ఎమ్మెల్యే నవాజ్‌బాషా



బొమ్మనచెరువులో రైతులకు ఉలవలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా, సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి

మదనపల్లె : రైతు సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా రాష్ట్రంలో సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం నియోజకవర్గంలోని మదనపల్లె, రామసముద్రం, నిమ్మనపల్లె మండలాల్లో రైతులకు ఉలవలు పంపిణీ చేశారు. మదనపల్లె మండలంలో బొమ్మనచెరువు సర్పంచ్ దండుకరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉలవల పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు ఘనస్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవాజ్‌బాషా మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో.. ప్రభుత్వ ఆధ్వర్యంలో పంపిణీ చేసే రాయితీవిత్తనాల కోసం రైతులు వ్యవసాయకార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ.. టోకెన్లు తీసుకుని, చాంతాండం క్యూలో ఉదయం నుంచి సాయంత్రం వరకు నిల్చుని ఉసూరుమంటూ వెళ్లాల్సి వచ్చేదన్నారు. జగనన్న పాలనలో రైతులు ఎక్కడకు వెళ్లాల్సిన అవసరం లేకుండా వారి వారి గ్రామాల్లోని ఆర్‌బీకే కేంద్రాల్లో అడిగిన వారందరికీ లేదనకుండా విత్తన పంపిణీ జరుగుతోందన్నారు. అలాగే ఎరువులు, పురుగు మందులు, యూరియా తదితరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతును రారాజుగా చేయాలన్నదే జగనన్న ధ్యేయమని, మహానేత వైఎస్సార్ అపరభగీరథుడిలా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపడితే... ఆయన తనయుడిగా జగనన్న వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీ నాలుగన్నరేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి గురించి ఎవరైనా అడిగితే బొమ్మనచెరువు పంచాయతీలోకి వస్తే తెలుస్తుందన్నారు. సచివాలయ భవనం, ఆర్‌బీకే, ప్రతి గ్రామంలో సీసీరోడ్లు, విలేజ్‌హెల్త్‌క్లినిక్...కళ్ల ఎదురుగానే కనిపిస్తూ జగనన్న పాలనకు సజీవ సాక్ష్యాలుగా నిలుస్తాయన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో చంద్రబాబునాయుడు ఆధారాలతో సహా దొరికిపోవడంతో సీఐడీ అధికారులు కేసు నమోదుచేసి అరెస్ట్ చేస్తే ప్రభుత్వం కక్షపూరితంగా చేసిందంటూ ఎల్లోమీడియా రాద్ధాంతం చేస్తోందన్నారు. సర్పంచ్ దండుకరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ..మంచిచేసిన వాళ్లను ఎప్పటికీ మరచిపోవద్దని, రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి జగనన్నను గెలిపించుకోవాలన్నారు. వ్యవసాయశాఖ ఏడీఏ దీక్షాకుమారి మాట్లాడుతూ..వర్షాభావ పరిస్థితుల్లో వేరుశెనగ, ఇతర పంటలు సాగుసక్రమంగా జరగకపోవడంతో ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ఉలవల పంపిణీ చేస్తోందన్నారు. 10కిలోల ఉలవల ధర రూ.1,080గా ఉంటే 80శాతం రాయితీతో ప్రభుత్వం రూ.216కు పంపిణీ చేస్తోందన్నారు. అనంతరం బొమ్మనచెరువు పంచాయతీలో నూతనంగా మంజూరైన పెన్షన్లను బ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నగదు, పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డెమ్మ, వెలుగుచంద్ర, ఎంపీటీసీ రామచంద్ర, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, ఆర్‌బీకే చైర్మన్ కత్తిరాజు, సర్పంచ్ గణేష్, పోతబోలునాగరాజ, బావాజాన్, నారాయణస్వామి, ఎంపీడీఓ భానుప్రసాద్, ఏఓ నాగప్రసాద్ పాల్గొన్నారు.

నిమ్మనపల్లెలో..

నిమ్మనపల్లె మండలం రెడ్డివారిపల్లె గ్రామసచివాలయం వద్ద రైతులకు రాయితీ ఉలవల విత్తనాలను ఎమ్మెల్యే నవాజ్‌బాషా, వైఎస్సార్ సీపీ నాయకులు నరేంద్రరెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 600 అబద్ధపు హామీలతో 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తే...2019లో కేవలం రెండుపేజీల మేనిఫెస్టోతో అధికారంలోకి వచ్చిన జగనన్న 100 శాతం హామీలు అమలుచేశారన్నారు. రైతులు, పేదలకు మంచిచేస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించాలని, మరోసారి జగనన్నను సీఎంగా చేసుకుందామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు, సింగిల్‌విండో రెడ్డిశేఖర్‌రెడ్డి, మండల పార్టీ ఇన్‌చార్జ్ రమణారెడ్డి, సచివాలయాల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, ఏఓ మురళీమోహన్, తహసీల్దార్ సీ.ఆర్.మంజుల, ఎంపీడీఓ శేషగిరిరావు, హార్టికల్చర్ అధికారి ఈశ్వర్‌ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సామాజిక పింఛన్లు



లబ్ధిదారులకు పింఛన్ అందజేస్తున్న నాయకులు

నిమ్మనపల్లె : కుల,మత,పార్టీలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా సామాజిక పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేస్తోందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. బుధవారం మండలంలోని రెడ్డివారిపల్లె సచివాలయం-1,2 పరిధిలో నూతనంగా పెన్షన్‌లు మంజూరైన 28మంది లబ్ధిదారులకు ఎంపీపీ నరసింహులు, వైఎస్సార్ సీపీ నాయకులు నరేంద్రరెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పేద ప్రజల సంక్షేమం కోసం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అనుక్షణం పనిచేస్తోందన్నారు. అన్నివర్గాల ప్రజలకు మేలు జరిగేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. విద్య, వైద్యరంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, మండల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ రమణారెడ్డి, సచివాలయ కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ జయప్రకాష్‌రెడ్డి, ఎంపీడీఓ శేషగిరిరావు, తహసీల్దార్ సీ.ఆర్.మంజుల, సర్పంచ్‌లు సుబ్రహ్మణ్యం, చంద్రాయుడు, వైఎస్సార్ సీపీ నాయకులు యుగంధరరెడ్డి, విజయకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

లబ్ధిదారులకు కొత్త పింఛన్ల అందజేత

కురబలకోట: మండలంలో కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు బుధవారం పంపిణీ చేశారు. మండలపరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో జెడ్పీటీసీ బైసాని జ్యోతి, ఎంపీపీ బి. దస్తగిరి, మార్కెట్ కమిటీ చైర్మన్ డీఆర్ ఉమాపతిరెడ్డి పింఛన్ సొమ్మును 252 మందికి రూ. 7 లక్షల నగదు అందజేశారు. వారు మాట్లాడుతూ పింఛన్ లబ్ధిదారుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందన్నారు. కుటుంబంలో గౌరవాన్ని తెచ్చి పెడుతుందన్నారు. ఆసరాగానే కాకుండా భరోసాను ఇస్తుందన్నారు. అంతేగాకుండా ఆరోగ్యాన్ని ఆయుష్షును కూడా పెంచుతుందన్నారు. ఒకరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడకుండా ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛన్ సొమ్ము ఇంటి వద్దనే అందుతుందన్నారు. కొత్తగా పింఛన్ సొమ్ము అందుకున్న లబ్ధిదారుల్లో ఆనందం వెల్లివిరిసింది.

పెద్దతిప్పసముద్రం: మండలంలో 230 మంది లబ్ధిదారులకు కొత్తగా వైఎస్సార్ పెన్షన్ కానుక మంజూరైనట్లు ఎంపీడీవో గిరిధర్‌రెడ్డి బుధవారం పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది చేతుల మీదుగా లబ్ధిదారులకు పెన్షన్ నగదు అందజేసినట్లు ఎంపీడీఓ తెలిపారు.

ములకలచెరువు: మండలంలోని వేపూరికోట సచివాలయం పరిధిలో కొత్తగా మంజూరైన పింఛన్లను సర్పంచు సునిత, ఎంపీటీసీ శ్రీనివాసులురెడ్డి బుధవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

రామాలయంలో పూజలు

పెద్దతిప్పసముద్రం: స్థానిక సంత బజారులో వెలసిన రామాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. పీటీఎంకు చెందిన సనగరం పట్టారామయ్య ఆధ్వర్యంలో అభిషేకాలు, రామతారక హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితులు కన్నాస్వామి, ఫణిస్వామిలు భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరై పూజలు చేశారు.

పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలు

మదనపల్లె సిటీ: వినాయక చవితికి మట్టి వినాయకుని విగ్రహాలు నెలకొల్పాలని ట్రాఫిక్ ఎస్.ఐ క్రిష్ణయ్య అన్నారు. బుధవారం పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరుతూ విశ్వహిత డిగ్రీ కాలేజీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఎస్.ఐ మాట్లాడుతూ పీఓపీ విగ్రహాల వల్ల పర్యావరణ దెబ్బతింటుందన్నారు. మట్టి వినాయకుని ప్రతిమలకు పూజలు చేయాలని కోరారు. కార్యక్రమంలో కాలేజీ కరస్పాండెంట్ ఉదయభాస్కర్, మోహన్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్ద అసోసియేషన్‌గా ఎన్ఎంయూకు గుర్తింపు

పీలేరురూరల్ : ఏపీఎస్ ఆర్టీసీలో నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ) అతిపెద్ద అసోసియేషన్‌గా ప్రభుత్వం గుర్తించిందని ఆ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు సి.వి. రమణ, సుబ్రమణ్యంరాజు తెలిపారు. బుధవారం స్థానిక డిపో కార్యాలయం వద్ద బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ యూనియన్ ప్రభుత్వం గుర్తించడం గర్వకారణమన్నారు. కార్మికుల సమస్యలపై మరింత బాధ్యతగా రాజీలేని పోరాటం చేస్తామని తెలిపారు.

పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

పెద్దతిప్పసముద్రం: వైఎస్సార్‌సీపీ పాలనలో పారదర్శకంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నరని ప్రజా ప్రతినిధులు, నాయకులు మహమూద్, సుబ్బరాం, శివన్న, డ్రిప్ రమణ అన్నారు. బుధవారం మండలంలోని కమ్మచెరువు పంచాయతీలో పల్లెబాట నిర్వహించారు. నాలుగున్నరేళ్ళ జగనన్న పాలనలో అమలు చేసిన పథకాలు, హామీలతో పాటు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. అనంతరం పలు చోట్ల వైఎస్సార్‌సీపీ నూతన జెండాలను ఆవిష్కరించారు. మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు చెరువు నరసమ్మ, గొర్ల కాంతమ్మ, పట్టెరిక శంకర్, వెంకటసుబ్బారెడ్డి, గొర్ల శ్రీనివాసులురెడ్డి, ఉత్తంరెడ్డి, బాబురెడ్డి,చెరువు నరసింహులు పాటు ఎంపీడీఓ గిరిధర్‌రెడ్డి, ఏవో ప్రేమలత, ఏఈలు ఉత్తన్న, హరి, నిరంజన్, ఏపీఎం శ్రీనివాసులు పాల్గొన్నారు.

సబ్సిడీతో ఉలవలు పంపిణీ

కేవీపల్లె : ఖరీఫ్‌లో వేరుశనగ సాగు చేయని రైతులకు 80 శాతం ప్రభుత్వ రాయితీలో ఉలవలు పంపిణీ చేస్తున్నట్లు ఏవో శ్రావణి తెలిపారు. బుధవారం కేవీపల్లె, గర్నిమిట్ట రైతు భరోసా కేంద్రాలలో రైతులు ఉలవలు పంపిణీ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ రైతుల అవసరం మేరకు ఉలవలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

అన్నదానం.. మహా పుణ్యకార్యం

ఘనంగా ఎమ్మెల్యే చింతల జన్మదినోత్సవం



పీలేరులో అన్నదానం చేస్తున్న నాయకులు



వాల్మీకిపురం: రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

పీలేరు: ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి జన్మ దిన వేడుకలను వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక మార్కెట్ యార్డు వద్ద 61 కేజీల కేక్ కట్ చేసి పంచి పెట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, భగవంతుడు అయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు. అనంతరం సునీల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో 500 మందికి అన్నదానం చేశారు. జి.వి. రాకేష్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ యల్లయ్య, మండల కన్వీనర్ జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు హబీబ్‌బాషా, నాయకులు మహితా ఆనంద్, పెద్దోడు, హరిత, ఉదయ్‌కుమార్, హుమయూన్, నరసింహారెడ్డి, షాకీర్, మునీర్ పాల్గొన్నారు.

కేవీపల్లె : ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం కేవీపల్లె, ఎంపీపల్లెలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, ఎంపీపీ ఈశ్వరమ్మ, జెడ్పీటీసీ గజ్జెల శృతి, నాయకులు గజ్జెల శీన్‌రెడ్డి, పొత్తపు సతీష్‌రెడ్డి, దినేష్‌రెడ్డి, యర్రమరెడ్డి, పి. ద్వారకనాథరెడ్డి, మోహన్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకిపురం: ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి జన్మదిన వేడుక సందర్భంగా బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో జెడ్పీటీసీ నిర్మల, సర్పంచ్ గంగులమ్మ కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం స్థానిక శ్రీ షిర్డీసాయి ఆలయంలో విశేష పూజలు నిర్వహించి, నిండునూరేళ్ల ఎమ్మెల్యే చింతల ఆరోగ్యంతో నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించాలని కొనియాడారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసి, అన్నదానం చేశారు. అలాగే స్థానిక చౌడేశ్వరి దేవి వృద్ధాశ్రమంలో వృద్దులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు రవి నాయక్, అబ్దుల్ కలీమ్, మహబూబ్‌బాషా, రవీంద్రారెడ్డి, రవి, రాయుడు, చికెన్‌మస్తాన్, సైపుల్లా, షాహెద్, సాధిక్, సుధాకర పాల్గొన్నారు.

కలికిరి: ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా ఇందిరమ్మకాలని వద్ద వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు భోగేష్, మైనార్టీ జేఏసీ వ్యవస్థాపకుడు ఎంఐ హనీఫ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నూర్జహాన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమాలలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ నల్లారి తిమ్మారెడ్డి, ఎస్వీయూ పాలకమండలి సభ్యులు డా. సురేంద్రనాథ రెడ్డి, డీపీఎంఓ డాక్టర్ లోకవర్ధన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, మండల ప్రత్యేక ఆహ్వానితులు రత్నశేఖర్ రెడ్డి, శివాజీ, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

గుర్రంకొండ: గుర్రంకొండలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. బుధవారం స్థానిక భవిత కేంద్రంలో ఎమ్మెల్యే జన్మదినాన్ని వికలాంగ పిల్లల మధ్య జరుపుకొన్నారు. ఈసందర్భంగా దివ్యాంగ పిల్లలకు పండ్లు, స్వీట్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో జెడ్పీటీసీ సమ్రీన్ ముక్తియార్, మండల ఆర్బీకే చైర్మన్ జయచంద్రారెడ్డి, హౌస్‌ఫెడ్ చైర్మన్, కార్యదర్శులు నక్కాగోపి, గయాజ్ అహ్మద్, మండల ప్రత్యేక ఆహ్వానితులు అప్పల్ల తదితరులు పాల్గొన్నారు.

కలకడ : ఎమ్మెల్యే చింత రామచంద్రారెడ్డి మంచికి మారుపేరు అని ఎంపీపీ శ్రీదేవి, సింగల్‌విండో అధ్యక్షుడు వెంకట్రమణరెడ్డి(బాబురెడ్డి), కన్వీనర్ కమలాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే చింతల జన్మదినం పురస్కరించుకుని కేక్‌కట్‌చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కోన సర్పంచ్ జల్లా రాజగోపాల్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఈశ్వర్‌నాయుడు, ఎంపీటీసీ సభ్యులు క్రిష్టారెడ్డి, పురుషోత్తంనాయుడు, ఆర్‌బీకే చైర్మన్ హరినాథరెడ్డి పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి



మాట్లాడుతున్న డీఎస్పీ మహబూబ్‌బాషా

పీలేరు : వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని రాయచోటి డీఎస్పీ మహబూబ్‌బాషా అన్నారు. బుధవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో గణేష్ ఉత్సకమిటీ, హిందూ, ముస్లిం, క్రైస్తవ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు పట్టణంలో గణేష్ విగ్రహాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాల సందర్భంగా భక్తులు, ప్రజలు పోలీస్ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని సూచించారు. విగ్రహాలు ఏర్పాటు చేయనున్న కేంద్రాల వివరాలు ముందుగా పోలీసులకు సమాచారం తెలియజేయాలని కోరారు. వచ్చే నెల 20న నిర్వహించనున్న గణేష్ విగ్రహాల ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమానికి పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ మోహన్‌రెడ్డి, సర్పంచ్ డాక్టర్ హబీబ్‌బాషా, ఉత్సవ కమిటీ సభ్యులు భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మోహన్ రెడ్డి, శ్రీధర్, రమణ, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో స్కూల్‌గేమ్స్ పోటీలు



క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

రామసముద్రం: రామసముద్రం మండలం దిన్నిపల్లి సమీపంలోని ఆదర్శపాఠశాలలో బుధవారం మండల స్థాయిలో (ఎస్‌జిఎఫ్)స్కూల్‌గేమ్ ఫెడరేషన్ పోటీలు నిర్వహించారు. వాలీబాల్ అండర్-14, జూనియర్ బాలుర, బాలికలు అండర్-17 సీనియర్ బాలుర, బాలికలకు పోటీలు నిర్వహించారు. పోటీలకు మండలంలోని అరికెల, రామసముద్రం, మోడల్‌స్కూల్, కెసి.పల్లి, మట్లవారిపల్లి , చెంబకూరు, కెజీబీవి పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులను నియోజకవర్గ స్థాయిలో పాల్గొనడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ మునస్వామినాయక్, హెచ్ఎం ఎం.చిట్టిబాబు, మండల పాఠశాల పీఈటీలు పాల్గొన్నారు.

అట్టహాసంగా స్కూల్ గేమ్స్ పోటీలు

మదనపల్లె సిటీ: మదనపల్లె మండలం సీటీఎం జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్కూల్‌గేమ్స్ పోటీలు అట్టహాసంగా జరిగాయి. బాల్‌బాడ్మింటన్, టెన్నికాయిట్ పోటీలు నిర్వహించారు. మండల స్కూల్‌గేమ్స్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు నియోజకవర్గ పోటీల్లో పాల్గొంటారని మండల కో ఆర్డినేటర్ శివశంకర్ తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం రుషికేశవ్, పీడీలు నాగరాజ, నరేష్, బద్రి, అన్సర్, సుధాకర్, కమలేష్, లత, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలి

వాల్మీకిపురం: క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల హెచ్ఎం శ్రీదేవి అన్నారు. బుధవారం విద్యార్థులకు స్థానిక పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో భాగంగా బాల్ బాడ్మింటన్, త్రోబాల్, ఖోఖో, లాంగ్ జంప్, డిస్కత్రో పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులు గురువారం పీలేరు ప్రభుత్వ పాఠశాలలో జరిగే నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. తమ పాఠశాల నుంచి బాల్ బాడ్మింటన్‌కు ఎంపికై న సీనియర్ క్రీడాకారులు చందు, ప్రీతిక, జోషిత రెడ్డి, లిఖిత, జాహ్నవి, జూనియర్ క్రీడాకారులు నవ్య, హిమశ్రీ, భవ్యశ్రీ, రూహి ఫిర్దోస్, మేఘన, జ్ఞానప్రసున ఎంపికైనట్లు తెలిపారు.

కార్మికుల సంఖ్యను పెంచాలని డిమాండ్

మదనపల్లె : పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మున్సిపల్ పారిశుద్ధ్య విభాగంలో కార్మికుల సంఖ్య పెంచాలని, పనిచేస్తున్న వారిపై పనిభారాన్ని తగ్గించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వర్రిసురేష్‌కుమార్, కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక కార్యాలయంలో కరోనా సమయంలో విధులు నిర్వహించిన కార్మికులతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మున్సిపాలిటీలోని 35 వార్డుల్లో 2లక్షలకు పైగా జనాభా ఉన్నారన్నారు. అలాగే సమీప గ్రామాల నుంచి వ్యాపారాలు, ఇతర అవసరాల నిమిత్తం మరో 50వేల మంది పట్టణానికి రాకపోకలు సాగిస్తుంటారన్నారు. ఇంతమందికి కలిపి 241 మంది కార్మికులు మాత్రమే పనిచేస్తున్నారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో గతంలో పనిచేసిన 80మందితో పాటుగా మరో 70 మందిని అదనంగా తీసుకుంటే తప్ప పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపడే అవకాశాలు లేవన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షురాలు పృథ్వీరాజ్, డైలీవేజెస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శేఖర, రేణుక, శ్రీరాములు, అనూరాధ పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు



గుడిశవారిపల్లెలో పల్లెబాట నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

పెద్దమండ్యం: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందిస్తున్నట్లు ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక అన్నారు. మండలంలోని పాపేపల్లె పంచాయతీలోని గురివిరెడ్డిగారిపల్లె, పి తురకపల్లె, గుడిశవారిపల్లె, పాపేపల్లె, దాసరిపేట, మాలపల్లె, కుమ్మరపల్లె, చల్లావాండ్లపల్లె, యల్లంవారిపల్లె, వెలిగింటివారిపల్లె, వెలిగింటివారిపల్లె హరిజనవాడ, గాజులపల్లె, మల్లప్పనాయుడు కాలని, గొర్లవానికుంట గ్రామాల్లో బుధవారం అధికారులతో కలిసి పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎంపీపీ వివరించారు. ప్రభుత్వం పేదల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పీరమ్మ, ఎంపీడీవో శ్రీధర్‌రావు, ఎండీసీ అధ్యక్షుడు గుర్రం రమేష్, సర్పంచ్‌లు పీరాన్‌బి, జింకా విశ్వనాథ, సోదనపల్లె బాషా, కంటి విశ్వనాథరెడ్డి, ఎంపీటీసీలు గీతా, జయరాం, శారదమ్మ, వాటర్‌షెడ్ చైర్మన్ గల్లా నరసింహులు, మాజీ సర్పంచ్ నజీర్‌అహ్మద్, పార్టీ మండల కన్వీనర్ చాను తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్ పాలనలో సంక్షేమ విప్లవం



పల్లెబాటలో నాయకులు, అధికారులు

కురబలకోట: సీఎం వైఎస్ జగన్ పాలనలో సంక్షేమ విప్లవం కొనసాగుతోందని జెడ్పీటీసీ బైసాని జ్యోతి, బైసాని చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ బి. దస్తగిరి అన్నారు. బుధవారం చింతమాకులపల్లె గ్రామంలో సర్పంచ్ కోళ్ల విమలమ్మ, ఆగ్రామ ఇన్‌చార్జి కోళ్ల వాసుదేవ రెడ్డి ఆధ్వర్యంలో పల్లెబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికివెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పథకాలు అందకపోతే చెప్పాలన్నారు. ఇన్ని సంక్షేమ పథకాలు ఇచ్చిన సీఎం జగన్‌లా గతంలో ఎవ్వరూ లేరన్నారు. మారు మూల గ్రామాలకు కూడా తారు రోడ్లు వేశారని, సంతోషంగా రాకపోకలు సాగిస్తున్నామని గ్రామస్థులు తెలిపారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతుల తనిఖీ





పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గోపాలకృష్ణ, గుర్రంకొండలో తహసీల్దార్..

పీలేరు రూరల్ : పీలేరులో పోలింగ్ కేంద్రాలను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. గోపాలకృష్ణ పరిశీలించారు. బుధవారం పట్టణంలోని మార్కెట్‌యార్డు, వెలుగు కార్యాలయం, పంచాయతీ కార్యాలయం, మెయిన్ స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కోటపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. నియోజకవర్గంలో 280 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. మండలంలో 72 కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. 1500 ఓట్లకు మించిన పోలింగ్ కేంద్రాలను పునర్విభజన చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ ధనుంజయలు, ఏఎస్‌వో రామ్మోహన్, ఆర్ఐ చాణక్య పాల్గొన్నారు.

గుర్రంకొండ: మండలంలోని ఖండ్రిగ, శెట్టివారిపల్లె, అమిలేపల్లె, తరిగొండ, గుర్రంకొండ, మర్రిపాడు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను బుధవారం తహసీల్దార్ ఖాజాబీ తనిఖీ చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కరెంటు, గదులు, కిటికీలు, వెలుతురు, విద్యుత్ సౌకర్యం వంటి వసతులపై ఆరా తీశారు. లేని చోట్ల వెంటనే వాటిని ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశించారు. ఆమె వెంట ఏపీవో ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

మూడు చెరువులు వేలం

ములకలచెరువు: మండలంలోని బురకాయలకోట సచివాలయంలో బుధవారం మూడు చెరువుల్లో చేపలు పట్టుకోవడానికిగాను వేలం పాటను సర్పంచు వై.విజయమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. చిన్నాయనచెరువు రూ.20,500, పెద్దచెరువు రూ.5 వేలు, గంగినాయునిచెరువు రూ.5 వేలకు వేలంలో దక్కించుకున్నారు. రూ.30,500 ఆదాయం వచ్చినట్లు సర్పంచు పేర్కొన్నారు.